ప్రణతి క్రియేషన్స్ కూనిరెడ్డి శ్రీనివాస్ జూలై 11 విడుదల వ్యాపారి 100% Profit

సూర్య
Friday, July 17, 2009

High Medical Expenses? Go for a Health Insurance Plan.
Replay Find Answers Click here SIEMENS



Airfares starting at Rs 2,629 All INCLUSIVE NO HIDDEN COST Just book 5 days in advance yatra.com Book now *Conditions apply

# రాయితీలు, ప్రోత్సాహకాలు

నేడే కేంద్ర ఆర్థికమంత్రి ప్రణబ్‌ముఖర్జీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఎన్నో రంగాలు.. పరిశ్రమలు.. సంస్థలు ఆతృతగా చూస్తున్నాయి. వారు చేసిన విన్నపాలను ప్రభుత్వ పరిగణలోకి తీసుకుంటుందా.. లేకపోతే పరిస్థితి ఎలా ఉంటుందన్న ఆలోచనలో ఉన్నాయి. బడ్జెట్‌లో తీసుకునే కొన్ని నిర్ణయాలు కొందరికి ఊరట కల్గిస్తే, మరికొందరికి ఆగ్రహాన్ని తెప్పిస్తాయి. ఏమైనా సాధారణ బడ్జెట్ ప్రజల బడ్జెట్‌గానే ఉంటుందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. అయినా ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. వారి అభిప్రాయాలు తెలుసుకుందాం.

## ఉత్పత్తి రంగం



అంతర్జాతీయ ఆర్థిక మాంద్యంతో దెబ్బతిన్న ఉత్పత్తి రంగానికి ప్రోత్సాహకాలు ఇచ్చే విషయంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. దీనితో నడుస్తున్న కంపెనీల స్థాయిని పెంచి దేశీయంగా, ఎగుమతులకు తోడ్పడతాయి. స్థానికఉత్పత్తి, ఉత్పత్తిదా రులను నిర్లక్ష్యం చేయవద్దు. రెండోది, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలతో ఓ బోర్డును ఏర్పాటు చేసి పరిశ్రమను నిలబెట్టేందుకు కృషి చేయాలి. మొత్తం 35 వేల కోట్ల భారతీయ మార్కెట్(నాలుగేళ్లలో 50 వేల కోట్లు అంచనా)లో 5 శాతం మాత్రమే ఫర్నిచర్ పరిశ్రమ దక్కించుకుంది. అందువల్ల ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి. వీటి నుంచి చైనా, మలేషియా వంటి దేశాలు చాలా లబ్ధిని పొందుతున్నాయి.

ఎగుమతులకు ఈసీజీసీ, బయ్యర్ల నుంచి స్థానిక ఉత్పత్తిదారుల రక్షణకు చట్టాలు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. దీని వల్ల స్థానిక ఉత్పత్తిదారులు, బయ్యర్ల మధ్య చాలా అకౌంటబులిటీని పొందవచ్చు.

ఎన్ఐడీ డిజైన్ దృష్టి అవసరం. ప్రతి రాష్ట్రంలో సుమారు ఒకటైనా. స్థానిక సంస్కృతి సంప్రదాయాలను గుర్తించి, భిన్నత్వాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఒక్క రూఫ్ టెక్నాలజీ కోసమే జర్మనీ వంటి దేశం పూర్తి సమయం(మూడేళ్లు) వెచ్చించినప్పుడు మనం ఎక్క ఎక్కడ ఉన్నామో, అర్థం చేసుకోవాలి. పరిమిత సమయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలి.

## విద్యారంగం



బడ్జెట్ నుంచి అంచనాల్లో దేశీయ గ్రాడ్యుయేట్లు, వృత్తినిపుణుల నాణ్యతలో అభివృద్ధి ప్రాధాన్యమిస్తారని బడ్జెట్ నుంచి ఆశిస్తున్నా మని పర్పుల్‌లీప్ సీఈఓ అమిత్ బన్సాల్ అన్నారు. గ్రాడ్యుయేట్లు ప్రభుత్వం సహకారం కోసం వేచిచూస్తున్నారు. విద్యార్థులు తమ పనితనాన్ని నిరూపించుకునేందుకు తమకు ఇన్వెస్ట్ చేయాల్సిన వారి అవసరం ఉందని అన్నారు. విద్యారంగం పుంజుకునేందుకు ప్రభుత్వం చేయాల్సినవి ఆయన మాటల్లో...

విద్యార్థులకు విద్యా రుణాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు పని అవకాశాన్ని కల్పించి, వారి ఖర్చులను చెల్లించే ఏర్పాట్లను ప్రభుత్వం చేయాలి.

పరిశ్రమ నుంచి గుర్తింపు పొందిన విద్యార్థులందరికీ ప్రభుత్వం తప్పనిసరిగా ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ఇవ్వాలి.

విద్యారంగంలో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సంస్థల పనికి రాయితీలు, ఇతర ప్రోత్సాహకాలు.

విద్యారంగానికి టెక్నాలజీ సామర్థ్యం పెంపొందించేందుకు సంస్థ పెట్టుబడులకు పన్నులు లేకుండా దిగుమతి సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుమతించాలి. ఐటీ సంస్థలు ప్రారంభించేందుకు మౌళికసదుపాయాల వ్యయం తగ్గాల్సి ఉంది.

విద్యారంగం కోసం కంపెనీల్లో పనిని ప్రోత్సహించే పన్ను రాయితీలు విద్యా సంస్థలకు ఇవ్వాలి.

## పర్సనల్ ఫైనాన్స్



ప్రత్యేకించి పర్సనల్ ఫైనాన్స్‌కు సంబంధించి తాము ఆశిస్తున్నవి...

బడ్జెట్‌లో ముందునుంచే మౌళిక రంగంపై దృష్టి ఉంది. గృహ రుణాల పన్ను లబ్ధి పెంపు ఆర్థికవ్యవస్థలో ద్రవ్యలభ్యత వృద్ధికి దోహదం చేస్తుంది. అంతేకాకుండా గృహ రంగంలో డిమాండును సృష్టిస్తుంది.

'నానో హౌసింగ్ ప్రాజెక్ట్' (చిన్న మధ్యతరహా గృహ నివేదిక) రాయితీలను ఇస్తుంది.

ఇది రియల్ ఎస్టేట్ డిమాండును పెంచుతుంది.

ఐటీఆర్, పన్ను అవతరణతో సాధారణ మనిషికి జటిల పరిస్థితి ఏర్పడింది. వెనక్కు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ద్రవ్యోల్బణం ప్రతిద్రవ్యోల్బణం స్థాయికి పడిపోయింది. ఆహార, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం తగ్గలేదు కదా ఇంకా పెరిగాయి. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

ప్రత్యేకించి ఎసోప్స్‌పై ఎఫ్‌బీటీ తొలగించాలి. పూర్తిగా తొలగించనట్లయితే, 15 శాతం పన్ను వేయాలి.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

8 శాతానికి సేవా పన్నును తగ్గించాలి.




**Other News From Business**

మూడింతలు పెరిగిన.. ఎల్ అండ్ టీ నికర లాభం

స్వల్పంగా పెరిగిన ద్రవ్యోల్బణం

ఆర్డర్స్ పూర్తిచేసే సత్తా ఉంది : మేటాస్ ఇన్‌ఫ్రా

స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్

సెక్యూరిటీ విక్రయాలతో 1000 కోట్లు

ఎఫ్‌టీఐఎల్‌తో ఎన్ఎమ్‌సీఈ ఒప్పందం




Copyright 2008 © SPR Publications